నల్గొండ సభను విజయవంతం చేయాలి

మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 11: కృష్ణా జలాల పరిరక్షణ, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల అప్పగింత పై అధికార కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 13న నల్లగొండ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర మాజీ హోంమంత్రి మహమూద్ అలీ కోరారు. ఆదివారం ఆజంపురాలోని బీఆర్ఎస్ పార్టీ పాతనగరం కార్యాలయంలో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గం ఇన్‌చార్జిలు, నాయకులతో మహమూద్ అలీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు సాధించడమే ఈ సభ ప్రధాన ఎజెండా అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కృష్ణా జలాల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరో ఉద్యమానికి నాంది పలికారని పేర్కొన్నారు. నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తీగల సునరితా రెడ్డి, సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, సామ స్వప్నసుందర్‌రెడ్డి, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు తీగల అజిత్‌రెడ్డి, ఆనంద్, నందు బిలాల్, ఇనాయత్ అలీ బాక్రీ, ఆజం అలీ, లాయక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నేతలతో సమావేశమైన మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ

సైదాబాద్, ఫిబ్రవరి 11 : ఉద్యోగం చేయాలనే తపన కలిగి నిరుద్యోగులైన 18-30 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలకు ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు నోబుల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు సురేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు ఇచ్చే రిటైల్ ట్రైనీ అసోసియేట్ కోర్సు శిక్షణ తరగతులకు కనీస విద్యార్హత ఇంటర్ అని తెలిపారు. డిజిటల్, తరగతి గది శిక్షణ అనుభవజ్ఞులైన నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందని, శిక్షణ పూర్తి చేసిన వారందరికీ ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, పది, ఇంటర్ పాస్ మెమో, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు ఇవ్వాల్సి ఉంటుంది. ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ మహిళలకు చేయూతనివ్వటం కోసం నోబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తమ దరఖాస్తులను అంబర్‌పేట బాపునగర్ ఇండియన్ పెట్రోల్‌కు ఎదురుగా ఉన్న తమ కార్యాలయంలో అందించాలని, వివరాల కోసం ఫోన్ నెంబర్ 8886302224 ను సంప్రదించాలని ఆయన కోరారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

రామంతాపూర్, ఫిబ్రవరి 11: రామంతాపూర్ డివిజన్‌లోని కామాక్షిపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ బండారి శ్రీవాణి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని కామాక్షిపురం వీధినంబర్ 7లో పర్యటించారు.కొత్త లైన్ వేయాలని, కొత్త సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు చేపడుతామన్నారు. కాలనీ అధ్యక్షులు దుర్గేశ్, నారాయణ దాసు,రవి పాల్గొన్నారు.ల

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ తీగల మాధవి సాయినాథ్ రెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి11: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి ఎంతో ఉందని కార్పొరేటర్ తీగల మాధవి సాయినాథ్ రెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ తీగల మధవి ఆదివారం శంకుస్థాపన చేశారు. మీర్‌పేట ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారని ఆమె గుర్తు చేశారు. సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, కీసర సుధాకర్ రెడ్డి, కీసర మిన్నారెడ్డి, తీగల రాజిరెడ్డి, పెండ్యాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

పార్కులో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్, ఫిబ్రవరి 11 : తెలంగాణ పార్కులో వాకింగ్ ట్రాక్‌పై పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ నాగేశ్వర్‌నగర్ కాలనీలోని తెలంగాణ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ పవన్‌కుమార్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్‌పై చెత్తా, చెదారం పేరుకునిపోవడంతో వాకర్స్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. పార్కులో చెత్తను ప్రతిరోజు శుభ్రం చేసి వాకర్స్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని పార్కులను ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కాలనీవాసులకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రామ్ నాథ్ రెడ్డి, విజయభాస్కర్, రాకేశ్ యాదవ్, లక్ష్మీరాజం, నారాయణ, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

కొత్తపేట డివిజన్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. కొత్తపేట కార్పొరేటర్‌గా మూడు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి పవన్‌కుమార్ తన నివాసంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ కొత్తపేట డివిజన్‌ను అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీ నాయకులు, అధికారుల సహకారంతో ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశ్విన్‌సింగ్, కొత్త తిరుమల్, గట్టు మహేశ్, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

-ఎల్బీ నగర్, ఫిబ్రవరి 11

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

కందుకూరులో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 11 : పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మండల పరిధిలోని హైదరాబాద్, శ్రీశైలం రహదారి గూడూరు గేటు వద్ద ఏర్పాటు చేసిన సాహ్రూట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, డాక్టర్ శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, యూత్ నాయకులు తాల్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, తల్లోజు లక్ష్మణాచారి, సర్పంచ్ కాకి ఇందిరమ్మ, క్రిష్ణ, అశోక్, డాక్టరు జంగయ్య, సీపీఎం నాయకులు దుబ్బాక రాంచందర్, కుమార్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లే కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డుకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగు నీటి హక్కులను కాపాడేందుకు ఈ నెల 13న నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం కందుకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ సభకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. నాగార్జున సాగర్, శ్రీశైలం మహా కృష్ణానది మీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్ర ప్రభుత్వానికి మన హక్కులను తాకట్టు పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ రంగానికి తీసుకుంటున్న వ్యతిరేక నిర్ణయాలను ఖండించారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 11 : ఇందిరాపార్కులో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో నిర్వహించే మహా ధర్నాకు సబ్బండ వర్ణాలు తరలిరావాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎంబీసీ కులాల రాష్ట్ర కన్వీనర్ దూగుంట్ల నరేశ్ కోరారు. పూలే జయంతి లోపు అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, బీసీలకు రూ. 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న మహా ధర్నాకు ప్రజలందరూ హాజరుకావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు ప్రతి ఒక్కరూ బాసటగా నిలువాలన్నారు. సోమవారం ఇందిరా పార్కు వద్ద ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

దూగుంట్ల నరేశ్

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 11 : విద్యార్థుల ఆసక్తి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ప్రోత్సహించటంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ప్రముఖ స్టాట్జ్‌వేర్ నిపుణులు, ప్రముఖ కంపెనీల సీఈవో లింగిడి శ్రీకాంత్ అన్నారు. చంపాపేట మినర్వా గార్డెన్‌లో జరిగిన శ్రీత్రివేణి పాఠశాల 36వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యున్నత ప్రతిభ కనబర్చిన 5 మంది విద్యార్థులకు రూ. 25 వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నామని తెలిపారు. 2022-23లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన శివానీ, నేహ, పూజిత, శతర్, యాకుబ్ అక్తర్‌లకు రూ. 25వేలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పాఠశాల చైర్మన్ జిట్టా సురేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శారద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దాసర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో బాలల చైతన్య కేంద్రంలో కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సహకారంతో విద్యార్థులకు యోగాసనాలు, విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు, వృద్ధుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సమాజానికి విద్యతో పాటు వినయం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం ఎంతో ముఖ్యమని చిన్న వయసులోనే యోగా వంటి వాటిపై విద్యార్థులు దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొలెమెని అశోక్, మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, రజనీకాంత్, నాయకులు మీగడి శేఖర్, బాల్‌రాజ్, యుగేంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

-కందుకూరు, ఫిబ్రవరి 11

ఆర్థిక సహాయం

కందుకూరు. ఫిబ్రవరి 11 : తమ స్నేహితుడి చనిపోగా తోటి మిత్రులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కందుకూరు మండల కేంద్రంలో బాలుర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2008-2009వ సంవత్సరంలో 10వ తరగతి చదువున్న భానుచందర్ మరణించారు. విషయం తెలుసుకున్న అప్పటి విద్యార్థులందరూ కలిసి రూ. 50 వేలను మృతుడి భార్య మౌనికకు అందజేశారు.

నూతన నియామకం

అధ్యక్షుడు సంజీవరెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 11 : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బొక్క చిన్నోల్ల సంజీవరెడ్డి ఎన్నుకోగా నియామక పత్రాన్ని ఏనుగు జంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడిగా కుమ్మరి కృష్ణయ్య, బూత్ కమిటీ అధ్యక్షుడిగా సొడపు శేఖర్‌గౌడ్, బొక్క దేవేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సరికొండ మల్లేశ్, మండల అధ్యక్షుడు క్రిష్ణనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, నాయకులు బొక్క నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎండీ ఖదీర్, సామ పాండురంగారెడ్డి, ఆనంద్‌రెడ్డి, సొడపు శంకర్‌గౌడ్, లక్ష్మీపతిగౌడ్, సురేశ్, షకీల్, దేవేందర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మలక్‌పేట, ఫిబ్రవరి 11: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రేష్ఠ శ్రీ కమలా హాస్పిటల్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దిల్‌సుఖ్‌నగర్ పరిసర ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, డెంటల్, కాస్మోటాలజీ, రిహాబిలిటేషన్ విభాగాల్లో డాక్టర్ కిశోర్, డాక్టర్ రవి, డాక్టర్ కిరణ్, డాక్టర్ ఆర్తి చందన ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీఎండీ, దంత స్కేలింగ్, ఎక్స్ రే, కాస్మోటాలజీ, హైడ్రో ఫేషియల్ సెషన్లలో కూడా ఉచిత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

సింగిల్ విండో కౌంటర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 11: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం శాలివాహననగర్ పార్కులో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి సింగిల్ విండో కౌంటర్లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్రలోన్, పీఎం ఉజ్వల యోజన, ఆధార్ కనెక్షన్, పీఎం ఆవాస్ యోజన, పీఎం స్వయంనిధి యోజన, జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన అటల్ పెన్షన్ యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన, టీబీ అవేర్‌నెస్ యోజన వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కిషన్, మెడికల్ డాక్టర్ ప్రణీత్, ఆధార్ కనెక్షన్ ఇన్‌చార్జి నసీర్, నాయకులు కొప్పుల దినేశ్, యాదగిరి సురేందర్, రాంచందర్, సందీప్, సంతోష్, ఉమేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

కాప్రా, ఫిబ్రవరి 11: ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌రావు పిలుపు ఇచ్చారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలోని సురానా చౌరస్తాలో కార్మిక సంఘాల ప్లాట్‌ఫామ్ ఆఫ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సీఐటీయూ చర్లపల్లి ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు భాస్కర్‌రావు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.శంకర్‌రావు, ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి ఎస్.శివబాబు, ప్రతినిధులు ప్రవీణ్, జే.చంద్రశేఖర్, శ్రీకాంత్, సత్యనారాయణ, శ్రీనివాసులు, గణేశ్, నరసింహ, వెంకటేశ్, బాలరాజు, మోయిన్‌పాషా పాల్గొన్నారు.

విజయవంతం చేయండి..

బోడుప్పల్, ఫిబ్రవరి11: ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణకుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం పరిధిలోని ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేశ్, సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్‌తో కలిసి సమ్మెకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, అన్వర్, కనకయ్య, సోమరాజు, వెంకటమ్మ, రాంచందర్, లక్ష్మి పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

బహుమతులు అందజేస్తున్న జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి, దేవేందర్‌రెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 11 : యువత క్రీడల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దెబ్బడగూడలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, ఎంపీటీసీ ఎల్మటి లక్ష్మీలతో కలిసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు టోర్నమెంట్‌లు దోహదపడుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకుసాగి గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. నేటి గెలుపును భవిష్యత్‌కు బంగారు బాటలుగా మలుచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం కన్వీనరు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ, మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జిట్టె రాజేందర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబరు సులేమాన్. గణేశ్, సామల దయాకర్‌రెడ్డి, మనోహర్ గుప్త, శ్రీనివాస్ గుప్త, జంగయ్య, శ్రావణ్, జంగయ్య పాల్గొన్నారు.

ఉన్నత విలువలు గల పౌరులుగా ఎదగాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 11: విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు సమాజంలో ఉన్నత విలువలు గల పౌరులుగా ఎదుగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఆదివారం కుషాయిగూడ జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కటి విద్యాప్రమాణాలతో, నైతిక విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కుషాయిగూడ సీఐ మహేశ్, హెడ్మాస్టర్ బాబు రెడ్డి, రమేశ్‌రెడ్డి, రంగారెడ్డి, ఎస్ఐ భద్రయ్య, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు సన్మానం

మల్లాపూర్: మల్లాపూర్ బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా రెండోసారి ఎన్నికై 3 సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

IN THE COURT OF THE HON' BLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA
O.S. No. 472 of 2022

Between:-
M/s. Navayuga Agricrop Pvt Ltd,Rep by its Authorized Signatory ....Plaintiff
AND
K. Eswaraiah and others Defendants1-4

To,
Mandadapu Manjula W/o M. Naveen,R/o. H No. 12-2-823/B, 163 IT Colony, Santhosh Nagar, Rajarajeshwari Temple, Asif Nagar, Hyderabad. ....Defendant No.4

Whereas the Plaintiff filed the above suit for Declaration of Title and Perpetual Injunction to declare the plaintiff as owner and possessor of suit schedule to an extent of Ac. 1.20 Gts in Sy.No.1585/^A., situated at Shabad Village, Muddemguda Grampanchayat, Shabad Mandal, Ranga Reddy District, and to declare sale deed vide No. 9 of 2021 dated 02.01.2021 and sale deed No. 10 of 2021 dated 02.01.2021, as null and void and not binding on the plaintiff and to grant perpetual injunction restraining the defendants from the interfering with the peaceful possession and enjoyment of the plaintiff over the suit schedule property. Whereas the above said suit is posted to 05.03.2024 at 10-30 A.M, for your appearance either in person or through an Advocate failing which the suit will be heard and decided as per law.
(BY ORDER OF THE COURT)

Gutha. Mallikharjuna Rao, Advocate
Flat No.509, Block 3A, Divya Sakthi Apartments Ameerpet, Hyderabad-16,
Phone No.9948090190.